# కృతజ్ఞత

---

శ్రీయుత కుందారపు లక్ష్మీకాంతరావు దేశముఖు, సూర్యాపేట (నైజాం)

బహుమానము రు 116.

క. శ్రీమద్భానుపురంధ్రికి
ఖామందుడ! స్వాపతేయఖని, శ్రీ కుందా
ర్వ్యమలరత్నవంశోద్భవ
రమణీయస్వాంత, ప్రథిత, లక్ష్మీకాంతా!

మ. నలుకోనల్ బడి ప్రాకినట్టి రుచిరానల్పప్రభాయుక్తశా
ఖల నొప్పారెడు కల్పభూజము భవత్కాంతారమం దుంట, పం
డుల నెన్నో కవికోకిలల్ దరిసి మోదముల్ చెమ్మగిల్లంగ, పా
టలచే నీ హృదయంపువీణియను మీటన్ నొత్తురిష్టాప్తికై.

ఉ. కోరినయంత నా కవిత కూరిమిబిడ్డను, రంగమందు నే
పారగ నాధిపత్య మొనయంగని, కావ్యరసంబు గ్రోలి, నే
గోరక, గట్నముం జదివి గొప్పదనం బిడితయ్య, నా మదిన్
పారము ముట్టు సంతసము ప్రాజ్ఞమతీ, కృతకృత్యు జేసితే.

గీ. ధన్యతను గంటి నీదు సంస్థానమందు
ప్రధమసన్మాన మంది, నూరార్లచేత
ధన్యవాదాలు నీకు నే దండిగాను
కబ్బముల నల్ల ప్రోత్సాహకారి వైతి.

గీ. మఱుపుదక్కిన రెడ్డిభూవరుల త్యాగ
శౌర్యసంపత్తి మాతృభాషానురక్తి
నాయురారోగ్యభాగ్యంబు లమర లక్ష్మీ
కాంతరాయుగాపుతను శ్రీకాంతు డెలమి.

గ్రంథకర్త.

కూంకటివేళ్లను పీకినారిదే గూడుపుఠానన్నా
పీకలునొక్కి పచ్చిరక్తము పీల్చారోరన్నా
దంపిభోగముల దావానలమున దహియించారన్నా
పిండిచేసి పూర్ధ్వపుండ్రముదిద్దిబేవురించిరన్నా!

దండివారు వృద్ధంతులువీరా
లుంఠువ్రాళ్లలోనుండరాదట
సర్వజీవులను సమతనుబ్రోచే
సర్వవ్యాపకుని సదనముపెట్టి
గంటగొట్టిరి గణగణమని జట
గానము జేసిరి ఝుణంఝుణఝుణఝుణ
ఎలుకలు పిల్లులు మెంతోసంతగ
కలకలమునికైంకర్యముచేసే
హరినిజూచుటే యపరాధంబని
హరిజనులనుబల్ హడలెత్తించిరి

నీశసోకితే ఛీఛీయని చన్నీళ్ళదేకిరన్నా
వాడకల్లితే ఘూఘూ యని చీవాట్లుపెట్టిరన్నా
పరులకుస్వాగతమిచ్చి పెద్ద తుపాను లేపిరన్నా
భరతమాతను బాధలపెట్టి పట్టిచ్చారన్నా
బుర్రకథయని...... భళి భళీ

3 పండువంటి హిందూఖండాన్ని ఖండఖండాలుగా జీల్చిచెండారోయ్
వ్రెండోరులువీరుపోట్లాడి వకదండివాని పాల్జేశారోయ్
మారుమనుము సేవగిస్తారు భోగమాళ్ళపంచబడిచస్తారోయ్
వారివీరితోడింటారు మనవాళ్ళుచూస్తేతప్పంటారోయ్
కల్లంలె గుర్రుమంటారు ఘూంటుఘూంటు సారాగంటకొట్టారోయ్
మల్లుగుడ్డ పూజచేస్తారు మనతల్లిఖాది సీసడిస్తారోయ్

నేలమున్నట వీరివంతట
నేలదాచుట వారివంతట
కాయకష్టము వీరివంతట
కాలుచాచుట వారివంతట

(శాస్త్రి, సీసాయుక్తంగా ప్రవేశం)

శర్మ:- ఏం (Brother) బ్రదర్, గుండెలు ప్రాణాయామం వసుతూ వుంటే ఇంత లేట్ (late) చేశావు.

శా:- ఏదన్నావులే వ్రాయి పెట్టి మొహామా, నాలాంటి (Smart fellow) స్మార్టు ఫెలో ఒక పని కల్పించడంటే ఏదో వుశ కుంభకోణంజరిపాడనుకో

శ:- (శాస్త్రిచేతిలోని సీసాలాగుకొని) (I see) ఐ సీ అదేంటో శల విస్తారా పండిత్ జీ.

శా:- అల్లాగే శలవిస్తాకాని, శ్రీపాదతీర్థం శాస్త్ర సేవించనియ్యి. (శర్మ సీసాచేతికివ్వగా త్రాగి) ఏముందోయి. ఒక పెట్టె వెంగ కవ్వు జేబుకు బుద్ధిచెప్పాను. (మనీపర్సు చూపెట్టును)

శ:- (నవ్వుతూ) (My God) మై గాడ్ బలే హానెబుల్ ప్రీచర్ వ్రాయి ఏదీ పేకు పేందు.

శా:- (తూలుతూ) అయితేం బ్రదర్ యీ పాపిష్టిడబ్బును మనం ఒక దినంకూడ మన పర్సులో వుంచం, వుంచదు, వుంచ కూడదు. (పచారు చేయును).

శ:- (తూలుతూ) అరె, శాస్త్రిమహాశయ్ కాంతంగారిని పడితే మనజన్మంతా కనక మయమవుతుందోయి.

శా:- (Yes) యస్. కాని అల్లాటివాళ్ళ తెరువెళ్ళితే దేహశుద్ధి సరిగా అవుతుంది.

శ:- వెర్రినాయనా యిన్నాళ్ళనుండి నా ప్రతాపాలు తెల్సుకోలేక వట్టి చవటలాగా మాట్లాడావు. అవమానం. మొదటిసారి క్షమించాను.

శా:- ధన్యోస్మి మాటవరసకన్నానుగాని, కాంతలంటే కక్కుర్తి పడనా, నేను మాత్రం.

శ:- (నవ్వి) ఆముండా దేవుడు ఆ అందాల రాశిని ఆ ముసలి వృషభానికి మెడగట్టకుంటే, మన ఆనందాల కాపురం చేస్తేగాదు.

ప్రాణమే లేని పూవులోఁ దేనెపోసె
శోభలేని నా జీవనజ్యోతి యయ్యె.

(యోచించి) మానవా మన అమ్మ కోప్పడుతుందేమో అటెళ్ళి కొన్ని పిడకలేర్చుకొంద రాదు. నేనిప్పుడే వస్తాగాని.

మా:- తెలివొచ్చిన తర్వాత, ఆయనే పిలుస్తారు గాని, నీవు రారా దక్కా వెళ్ళదాం.

క;- తమ్ముడూ, తప్పుగాదు పాపం మంచివాడు. మనకోసం ఎంత దెబ్బతిన్నాడో మాధవు గారూ!

మా:- సరే మంచిది వెళ్ళుతున్నాగాని, నీవు తొందరగా రా (వెళ్లును)

(ఇంతలో ప్రమోద్ కదలి కనులు తెరవబోగా కల్యాణి తలదించును ప్రమోద్ గ్రహించి అనేకాగారం కనబర్చి నిశ్చలుడగును. అప్పుడు కల్యాణి తలలో)

ఉ॥ యీవలకాని మోహపుఁ బ్రసీదము, లేనవనాఁడు దెందమున్
హావపరాగకీర్తి సుధాంబుధిని కని వెన్నెల్లినా
కేవ్రు మధూక్తులంపి నిలి లతలు పెంచుచునున్నవంక చే
నేవిధ బాయుదీపభువి, నేర్పడ దేమిటంబో దీక్షితా

(అంతట ప్రమోద్ లేచి కూర్చుండును కల్యాణి లేచి పోబోవును)

ప్ర:- అబ్బా దాహంగా వుందే ఇక్కడెక్కడైనా నీళ్లుదొరుకుతవా

క:- (నిల్చి) దగ్గరే చలమొకటుంది. త్రాగుదురుగాని రండి (పోబోవును)

ప్ర;- నన్ను రానిస్తావా, నీతో తాగొస్తావా.

క;- (చిరునవ్వుతో) నేను త్రాగితే మీదాహం పోతుందా?

ప్ర;- ఓ తప్పక

క;- అబ్బ మీమాటలింకా నిరండి. ఆయాసపడతారు.

ప్ర;- చేతకావటం లేదు. కొద్దిగా చేయూతనిచ్చావంటే—పోనీ నేనే వెళ్లి త్రాగుతా నీకు శ్రమెందుకు?

క:— [సిగ్గుతో కండ్లు కేసి చూచి] ప్రమోద్ (నవ్వును)

ప్ర:— [కౌగలించుకొని దృష్టికలిపి] కల్యాణీ!

(ఇంతలో మానవుడు ఆక్కా-యని కేక వేయును.)

క:— నే వెళుతా. విడవండి.

ప్ర:— రేపు సాయంత్రి కల్సుస్తావా యిక్కడనే యీ వేళకు.

క:— [తల పంకించి వెళ్ళలేక వెళ్ళలేక వెనుకకు చూస్తూ వెళ్ళును.]

ప్ర:— [కొంతవడి నిట్టూర్చి]

గేయం. ప్రణయంపు తేనియల్ - బాగుగా పూరించి
హృదయ పేటిక లోన బదిలః రచిననాదు
కలశంబు హరియించి గగనంబు నకు నెగసె
మాలయ మారుత మయ్యో నో

---

## ప్రథమాంకము.

### మూడవ రంగము

[ఇంట్లో ప్రమోద కుమారుడు కుర్చీ పయి కూర్చుని]

మనసే మాదిరి

ఎటులా- మనుదునే- నినునా- ప్రేయసి గాంచక జేకొనకా
తేనెల్ చిలికెడు భాషణముల్
తేటులు భ్రమియించు కన్గవలన్
జాలువాం, ఛాయను దూటేదను
సౌందర్య రాశిన్ నేనెటు మరతున్ ............ ప్రేయసిగ......

(కొంత యోజించి) విచారము. మన సాంఘిక స్వార్థారాధకులు తలుపున కొట్టినప్పుడల్లా, నా గుండెలు చెదురుతూ వున్నవి, సకలదేశ శిరోమణియై సర్వ కల్యాణ ప్రదమై సకల శాస్త్ర సంపన్నమైన, మన దేశ మాతను అస్పృశ్యతా పిశాచాని కప్పగించడం వల్ల, చిక్కి సోలి, సగమైపోయింది. గోముఖ వ్యాఘ్రములైన మత కర్తలు బీదల పాలిటి పెనుభూతములై అంటరాని తనానికర్పించి

శా:- అయితే భర్త్యాలేమీ గుర్తుకుండా ఎలా బయలుదేరటం.

స్వా:- అందుకే మన మొక మహత్తర కార్యం సాధించాల్సివుంది.

శర్మ:- What and how వురమాయించండి స్వామి

స్వా:- మనకావల్సింది వర్ఫికటం;

శా.- Yes sir అందరికంటే కావల్సింది జేమంది పాముల్లోకంలో

స్వా:- ఈ రాత్రికక్కడైనా పెద్దలాటుకోట్లామంటే బ్రతికి బయట పడ్డానున్న మాటే.

శర్మ:- Very good కానీ మెల్లంగా సూక్ష్మంగా కావాలి.

శా:- ఔను ఈ కొండల్లో జమీందారులతప్ప అన్యథా శరణం నాస్తి అన్నారు అర్థశాస్త్రంలో

స్వా:- అంతే ఈరాత్రే లూటీచేసి కొంత సర్దుకొన్నతర్వాత ఇక్కడ నుంచి బిచాణా ఎత్తుదాం.

శర్మ:- సంగతి సందర్భాలన్నీ మీ కవగతమేగా

శా:- వారికి తెలియని ప్రపంచముందా

స్వా:- అదీమాట

శర్మ:- ఏమో మా ప్రయత్నాలు కొండకు వెట్టుకున్నట్టు కాదుగదా?

శా;- (నవ్వుతూ) ఫర్వాలేదు పోకబోయినా తోకైనా మిగలదా

స్వా.-(ముక్కుంచికొంటూ) ఏమిటా శోహ్యం! చదవేస్తే వున్నమతి పోతోంది మీ మోహన్నన్న వంకరగీతలకు నేనేం చేస్తాను మీ మాయుష్మం.

శర్మ;-క్షమించండి సార్. సరదాగా ఒక జోక్ విసిరామేతప్ప మరేమీ కాదు

శా;- అంతే! ఇప్పుడు మీరు వుడీనోట్లోకి పోతున్నారెడీ

స్వా;- అదీదెబ్బ! ఆంజనేయులంత మాటన్నావ్ ప్రాయ

శర్మ;- మీరు Book చేసిన అడ్రసుల్లో బాంబుల మవనమే మాకు బహుమతి.

స్వా;- అయితే తగిన ప్రయత్నంలో వుందాం రండి.

మొదటిరంగం — సమాప్తి.

వేషధారి వీడునే? ఎట్టివేళ నైన;
యోగి భోగి కాగోరిన యోగ్య మగునె?

(వెళ్లును)

శ్రీ:- (నిట్టూర్పు విడచి) నీనితో వాదవాదం చేయుటం నిష్ప్రయోజనం... బహుశః నేను వలచిన పిల్లను పోగొట్టుకొన్నందుకు నీకు సంసారంపై మమత పోయుండొచ్చు. సరి. అన్ని అనుమానాలను వదలుకొని కాపురం పెట్టదామన్నా ఆ పిల్ల అమాయకి ఏమీ తెలియనిదిగాదు నీకు మనోవైకల్యం చూస్తే ఆవిడ్డగ్గానికి నాకేమీ లేదని నా అనుమానమే. హా దైవమా! ఇందరినన్నూ నన్నొక పిచ్చివాణ్ణి చేశావు. ఇక నీ యిష్టం, నా పాపం.

ఉ. ఒక్కండు సంతు గోరి హరియొక్కండు బిడ్డలు మొక్కగా, బలు
వొక్కండు నాతికై ముసలి యొక్కండు భార్యకు పోరుచేసె; వేఱొ
క్కండు తిండికై పిసినియొక్కండమేయ ధనంబు గాంచగా,
నిక్కరణిన్ జగంబు పదినేడ్చుట నీకు ముదంబె? ఈశ్వరా.

(మేను వాల్చును)

(ముగ్గురు చోరులు ముసుగులతో ప్రవేశం)

1 వ - (రెండవవానితో) ఇదిగో నీవు వా చాయన వెళ్ళి ఏమైనా విలువైన వస్తువులు లభిస్తవేమో వెదకు. (సైగ చేయును, మూడవవానితో) నీవు నలువైపుల కాపలా కాస్తూవుండు. నేను అతని మొలలో వున్న ఇనప్పెట్టె తాళపుచెవులు తిన్నగా లాగేస్తాను. (అని శ్రీవల్లభుని సమీపించి బాకుతో పొడవగా అతను ప్రమోద్ అని కేకవేసి స్మృతి తప్పును.)

శర్మ:- బాబో ఎంత పని జేశావే, నాకు కంపమెత్తుతుంది.

శా.- నా కాళ్ళు వణకుతున్నవి. ఏం జేసేది?

స్వా:- నౌకరినాగన్నలు నే నేం జేసేది? కీన్ తీసేవరకు నేలోని నా చేతిని గట్టిగా పట్టుకున్నాడు. గత్యంతరం లేక యీ పని జేయాల్సొచ్చింది, భయమెందుకు?

స్త్రీలు (ముగ్గురు మోసకాళ్ళను వీథిగుండా పోలీసు
జైలుకు తీసుకుపోవుచుండగా)

హ్వా:-

సీ. పెదవుల శ్రీసూక్తి యెదను పాములరక్తి
వెలయుచు వ్రాసెడు ధర్మపురుషులారా!
పైన జందెపుపోసఁ బ్రక్క బ్రాంకీసఁ
బూజలు సల్పెడు పూజ్యులార!
సభ నుపన్యాసాలఁ జంక దొంగప్రోనోట్ల
సామర్థ్యమును జాటు సదయులార!
తనవారి నంటక తదితరులను పీక
గూడి మాడెడు బుద్ధికుశలులార!

తే. గీ. మూషికోపలములఁ గన్గొరి ముఱిసి మెసవ
మిత్తి కెఱగాక యుండని యత్తెఱంగు
ఆదిలోఁ బాపపంటలు హాయి నిచ్చి
యంతమున శోకమునఁ జేల్చు నార్యులార! (నిష్క్రమణ)

శ్రీవల్లభుడు ప్రవేశించి)

సీ. కనకవలాడెడు కోమలాంగులఁ
జచ్చుకూళల వెంటఁ గట్టకుండ్రుగాక!
కొంగజపా ల్సేయు దొంగసాముల గుండె
లపవర్గ పీయూష మానుగాక!
నీ తల్లి కందోయి నీలాల నురలించు
అంటుజాడ్యము మొదలంటుగాక,
అస్తోక మగు మనీషాస్తేయసంపద
నుత్తరించెడు త్రాగు డుడుగుగాక,

తే. గీ. కుజనములకు గాక సుగుణనికుంజనులకు
స్రగతాంబూలమాదర మబ్బుగాక,
పరుల గాథానుషంగసంప్రాప్తి వీడి
భారతము పూర్వవిఖ్యాతి బడయుగాక. (నిష్క్రమణ)

